## సందడిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ

# జన్మదిన వేడుకలు



విశాఖపట్నం, జననేత న్యూస్: విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు, విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు శివాజీపాలెం ఆయన క్యాంపు కార్యాలయంలో సందడిగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి వంశీకృష్ణకు పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మధ్య నుంచి ఎదిగిన మనిషి అని, ప్రజల మనిషిగా ఆయనకు మంచి పేరు ఉందని వంశీకృష్ణ సేవలను పలువురు కొనియాడారు.
































